## 4

# శోధనల నుండి ఎక్కువ పొందుట (1:12-15)

"ది రైమ్ ఆఫ్ ది ఎన్సియన్ట్ మ్యారినర్" శామ్యూల్ టేలర్ కాలరిడ్జ్ వ్రాసిన పద్యము ఇది ఒక పురాతన నావికుడు తన సముద్రయాన కథను ఒక వివాహ సందర్భంగా అతిథిగా వచ్చిన వేరొక వ్యక్తితో చెప్పిన కథను తెలుపుతుంది. అంటార్కిటిక్ సముద్రంలో ఆపదకు చిక్కుకొని చిట్టచివరకు మాతృదేశం వైపుకు మళ్ళిన నావలో బతికి బయటపడి ఒడ్డుకు చేరిన ఒకే ఒక్క వ్యక్తి ఆ వృద్ధ నావికుడు, అతడు తాను ఆల్బట్రాస్ అనే పెద్ద సముద్రపు పక్షిని చంపినందుకు, ప్రకృతి విపరీత శక్తులు కావించిన ప్రభావము వలన ఈ విపత్తు సంభవించిందని ఆరోపించేవాడు.

కాల్‌రిడ్జ్ ఈ పద్యము రాసినప్పటి నుండి ప్రజలు తమ మెడ చుట్టూ "ఆల్బట్రాస్" అను అర్థోక్తితో తమ కష్టమును లేదా చిరాకును వ్యక్తపరచేవారు. జీవితంలోని శోధనలు నిరంతరం చిరాకుగా విశ్వాసుల మెడచుట్టూ "ఆల్బట్రాస్"గా చుట్టుకుంటూనే ఉంటాయనడంలో సందేహంలేదు.

క్రైస్తవ జీవితమనేది తరచూ చిత్రింపబడినట్టు సరళమైన అనుభవము కాదు. ఇతరుల వలె క్రైస్తవులు కష్టాలు మరియు ఆపదలను ఎదుర్కొంటారు. వారి శరీరాలు వారి పొరుగువారి శరీరములవలే ఎల్లప్పుడు రోగాలు మరియు గాయాలతో మొత్తబడుటకు సున్నితమైనవే, వారి ఇండ్లు నిప్పంటుకొని, వారి ఆస్తులు దొంగిలించబడి, వారి ఉద్యోగముపోయి మరియు ఇతరులవలెనే - వారి కుటుంబాలు అలజడికిలోనవుతాయి!

తరచూ జీవితం యొక్క బయటి శోధనలచే అంతరంగ శోధనలు కలుగుటకు అనుమతించుటయే క్రైస్తవులకు గల నిజమైన ప్రమాదం. మన పరిస్థితిని పరీక్షించుకొన్నప్పుడు, మనకు మనము దేవునిపై ఫిర్యాదు చేసేవారంగాను మరియు ఆయన ప్రేమను ప్రశ్నించువారంగాను, మరియు ఆయన చిత్తాన్ని విరోధించే వారుగాను కనపడతాము. యాకోబు 1:12-15లో, ఈ జీవితములో శోధనల వలన కలిగే రెండు వ్యతిరేక ప్రతిచర్యలను గూర్చి చెప్పుచున్నాడు. జీవిత శోధనలలో మార్పుతెచ్చుటకు విశ్వాసమును మనము ఎంతగా ఉంచుతాము అన్నదాని మీద ప్రతిఫలమనేది ఆధారపడియుంటుంది.

### బహుమతిని తెచ్చు ప్రతిచర్య -
### శోధనలను నమ్మకముగా సహించుట (1:12)

పేదరికానికి, సాంఘిక న్యాయానికి, లేదా అనారోగ్యమునకు, దేనికి సంబంధించినదైనా శోధనలను సహించుట ఏ సమయంలోనైనా సులభం కాదు. దీనితోపాటు శోధనలను ఎదుర్కొనేటప్పుడు ఎప్పుడైనా క్రైస్తవుడు నిరంతర కృషికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలెను (1:3, 4, 12) అని యాకోబు చెప్పుచున్నాడు. మనము శోధనల యొక్క ప్రారంభము నుండి అంతము వరకు చూసి ఏది ఏమైనప్పటికి విశ్వాసముతో నిలువవలసినవారమైయున్నాము. ప్రతి శోధనలో మనము విజయవంతమవ్వకపోవచ్చు, కానీ మనమెప్పుడూ నిరుత్సాహపడకూడదు

లేక మన జీవితముపై ఆధిపత్యము కలిగియుండుటకు శోధనలను అనుమతించరాదు.

సహించినవాడు "ధన్యుడని" యాకోబు చెప్పుచున్నాడు. "ధన్యులు" అనే గ్రీకుపదము చాలా సులువుగా "సంతోషము"గా తర్జుమా చేయబడింది. దురదృష్టవశాత్తు ఏ పదము దాని యొక్క పూర్తి ప్రభావాన్ని చూపడంలేదు. గ్రీకులు ఈ పదాన్ని వారి నిత్య దేవతల ప్రేమ గాథలను వర్ణించుటకు ఉపయోగించిరి.

పాఠ్యభాగములో, యాకోబు ఈ లోక సంబంధమైన కష్టాలకు దూరంగా ఉన్న జీవితాన్ని వర్ణించుచున్నట్టుగా వివరిస్తున్నట్టు కనిపిస్తుంది. "ధన్యత"ను దేవుని యొద్ద నుండి వచ్చు బహుమానంగా చిత్రించుచున్నాడు. దేవుడు బహుమానమిచ్చువాడని బైబిలు అనేకచోట్ల చెప్పుచున్నది (కొలొస్సయులకు 3:23, 24; హెబ్రీయులకు 11:6). సహించు వానికి "జీవకిరీటమును" బహుమానముగా ఇచ్చుచున్నాడు. "కిరీటము" అను పదము రాజసంబంధమైన కిరీటమును సూచించునప్పటికీ, దాదాపు ప్రత్యేకముగా ఈ పాఠ్యభాగములో ఇది గెలుపొందిన క్రీడాకారునికి ఇచ్చే పుష్పగుచ్ఛాన్ని సూచించును. శోధనకు విరోధంగా పోరాడి గెలిచిన క్రైస్తవునికి ఈ బహుమానము ఇవ్వబడుతుందని యాకోబు చెప్పుచున్నాడు, బహుమానమేమనగా, జీవకిరీటము (ఈ ప్రాపంచిక పోరాటాల నుండి విముక్తి పొందిన జీవితము).

### శోధనలచేత పరీక్షింపబడినప్పుడు శోధనలకు లొంగిపోవుట – హేతుబద్ధీకరణకు ప్రతిచర్య (1:13-15)

"బాధ్యతను యితరులపై నెట్టుటకు" మానవమాత్రులమైన మనము చూస్తు ఉంటాం. ఎంతో తరచుగా మనము మన పిల్లలు, "అతడే దానిని ప్రారంభించాడు"; "అతడే నన్ను అట్లు చేసేటట్లు చేసాడు"; "నా వైపు చూడకు, అది నా తప్పుకాదు" అను వాదనలు చేస్తూ వుంటాము. అది కేవలము పిల్లలతోనే కాదు కానీ తమ బాధ్యతల నుండి తప్పించుకోవాలని చూసే ప్రతివారు ఇలాగే మాట్లాడుతారు. ఫ్లిప్ విల్సన్ అనేవాడు ఇలా చెప్పుట ద్వారా మిలియన్ మందిని నవ్వించాడు, "దయ్యము నన్ను ఇట్లు చేయునట్లుగా చేసింది" అని చెప్పాడు. వారెందుకు నవ్వారు? మన సొంత క్రియలకు బాధ్యతను వహించ విస్మరిస్తే మన దురాశను అతని మాట ప్రతిధ్వనించింది. కొందరు తమ శోధనలకు మరియు శోధించబడుటకు, వారి పాప ఫలితాలకును దయ్యమును కాక దేవుని నిందించుచున్నారని యాకోబు చింతించుచున్నాడు.

జీవితమునందు గమనించిన విషయములననుసరించి మరియు తమ అనుభవాలు నేర్పిన దానిపై ఆధారపడి, యూదులు మనుష్యుడిని నడిచే నాగరిక యుద్ధమునకు రూపముగా చూసారు. వారు తుదకు మనుష్యునియందు ద్వంద్వ భావములు ఉద్దేశమునకు వచ్చిరి, అవి మంచి మరియు చెడులు. అవి ఒకదానికొకటి నిత్యము పోరాడుచున్నవి. పౌలు చెప్పినట్టు మనం అంగీకరించవలెను (రోమీయులకు 7:15), కానీ చెడు ఉద్దేశం ఎక్కడ నుండి వచ్చుచున్నది అనే విషయం చెప్పుటలేదు.

యూదులు వారి వాదనలో ముందుకు వెళ్ళుచూ "దేవుడే నన్ను చేసాడు కాబట్టి నా యొక్క పాపమునకు ఆయనే బాధ్యత" అని చెప్పారు. ఆ విధంగా దేవున్ని నిందించుట ఆదాము నుండి ఉండినదే, "అందుకు ఆదాము – నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ

స్త్రీయే, ...” (ఆదికాండము 3:12; నొక్కి చెప్పింది నాది) స్కాటిష్ కవి, రాబర్ట్ బర్న్స్ ఈ విధంగా చెప్పినప్పుడు అదే ఆలోచనను వ్యక్తపరచాడు:

నీకు తెలుసు నీవే నన్ను దురాశలోను,
ఇష్టానుసారంగా పోవుటకు బలంగా నిర్మించినవాడవు;
వారి మాయమాటలు నన్ను
తరచూ చెడు చేయుటకు నడిపించేవి.

ప్రజలు తమ పాపక్రియలనుండి తప్పించుకొనుటకు ఎల్లప్పుడు ఏడుస్తూ ఉంటారు, “నేను కేవలం మనుష్యుడిని.” దీని అర్థమేమంటే, దేవుడు మనలను యిలా చేసాడు కాబట్టి మన పాపములకు మనలను బాధ్యులుగా చేయకూడదు.[1]

యాకోబు ఈ విధమైన ఆలోచనను మార్చాలని ప్రయత్నించుచున్నాడు. మనము పాపము చేస్తే, మనము శోధనకు ఇవ్వబడితే, దానిని ఒప్పుకొని ముందుకు సాగుదాము. దేవుడు మన మార్గములను తడబడునట్లుగా చేసి మనము పడిపోవునట్లు చేయుటకు ఆలోచిస్తున్నట్టుగా మనము దేవునిని నిందించరాదు. యాకోబు ఈ విధంగా చెప్పుచున్నాడు, “దేవుడు కీడువిషయమై శోధింపబడనేరడు; ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు – నేను దేవునిచేత శోధింపబడుచున్నానని అనకూడదు” (1:13). చెడు చేయుటకు దేవుడే బాధ్యుడు అనుటకు దేవుని స్వభావమును గూర్చిన అజ్ఞానాన్ని ఈ లేఖనము చూపుచున్నది. దేవుడు చెడును ఎప్పుడూ అనుభవించలేదు లేదా చెడుచే శోధింపబడలేదు. ఎవరైనా శోధింపబడుచున్నప్పుడు ఆయన ఎట్లు బాధ్యుడుగా ఉండును? *ఆయన శోధింపడు*!

శోధనలకు లొంగిపోవటం మన ఆత్మల నాశనానికి కారణమగును. కానీ చాలా స్పష్టంగా, శోధింపబడుట అనేది తప్పు కాదు. ఒకవేళ అదే సరియైతే, యేసుక్రీస్తు సాతానుచే శోధింపబడినప్పుడు పాపిగా మారియుండెడివాడు (మత్తయి 4). మీరు ఆకర్షించబడిన దాని యెడల తప్పు చేయుటలో మరియు శోధనకు లొంగిపోవుటలో పాపము ఉండును. ఒక పాత సామెత ఇలా చెప్పుచున్నది, “మీరు మీ తలలపై పక్షులను ఎగరకుండా చేయలేరు, కానీ మీ వెంట్రుకలలో గూడును పెట్టుకొనుటకు అనుమతించరాదు.” శోధించబడకుండునట్లుగా మీరు సహాయం చేయలేరు, కానీ మీరు శోధనకు లొంగిపోకూడదు.

14 మరియు 15 వచనాలలో, పాపము యొక్క దుస్థితిని గూర్చి ఇవ్వబడింది మరియు ఈ దుస్థితిని నాలుగు మాటలలో వర్ణించవచ్చును.[2]

**ఆశ (1:14)**

“ఆశ” దానికదే సరియైన వర్ణన కాదు. ఆ పదము యొక్క వాస్తవికమైన అర్థమేమనగా, “దురాశ మరియు దానిని నియంత్రించక పోవుట.” “దురాశ” అని దానిని గూర్చి మాట్లాడటానికి గల కారణం ఏమిటంటే, దేవుడు ఆశించిన మార్గములో కాక వేరే విధంగా దానిని నెరవేర్చుకోవాలనే ఆతృత. ఉదాహరణకు, తినుట అనేది సహజం, కానీ తిండిబోతుతనము అనేది పాపము; నిద్రపోవుట సహజము, అయితే, సోమరితనము పాపము. హెబ్రీయులకు 13:4లో చెప్పినట్టు, “వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను,

పానుపు నిష్కల్మషమైనది గాను ఉండవలెను; వేశ్యా సంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును."

**మోసము (1:14)**

ఏ "దురాశ" కూడ అది ఉన్నట్టుగా కనిపించదు! "ఈడ్వబడి ఆకర్షించబడునట్లుగా" సాతాను దానిని శృంగారించును. RSV ఇక్కడ ఉపయోగించిన చేపలు పట్టేదాని నుండి తీసుకున్న రూపకాలంకార పదమైన – "ఎర" చాలా స్పష్టంగా ఉంది. ఇందులో అటుఇటు తిరుగుతూవున్న చేప అకస్మాత్తుగా వ్రేలాడుచున్న ఎరను చూచును. యింకా ఏమియు జరుగలేదు; అది కేవలం శోధించబడెను. అతి త్వరలో చేప ఎర అయిన పురుగు చుట్టూ తిరుగుతుంది, అయినా కాని ఇక్కడ సమస్యేమిలేదు. అయితే, ఎప్పుడైతే దానిలోని దురాశ నీటిలో "వ్రేలాడుచున్న" ఆ పురుగును గూర్చి ఉండవలసిన హెచ్చరికను కోల్పోతుందో, అప్పుడు ఆ చేప "చిక్కుకుంటుంది."

సాతాను మన బలము మరియు బలహీనతలను గూర్చి బాగుగా ఎరిగియున్నాడు. ఏమి చూపి ఆకర్షించాలో, వంచించాలో, మోసగించాలో సాతానుకు తెలుసు. శోధన మనలో ఒక బాధ్యతాయుక్తమైన తంత్రిని తాకనప్పుడు అది శోధన కాదు.

**అవిధేయత (1:15)**

దురాశ అవిధేయతతో కూడిన పనులకు జన్మనిచ్చుటను గూర్చి బైబిలు అనేక ఉదాహరణలను కలిగియుంది (అవిధేయ జీవన విధానమును గూర్చి కూడ). అవ్వ నిషేధించబడిన పండును గూర్చిన ఆశతో పోరాడినది, మరియు ఆమె యొక్క కోరిక అవిధేయ క్రియలకు ఆమెను అప్పగించెను. అమ్నోను తామారును మోహించెను, మరియు అణచజాలని అతని కోరిక ఆయనను మృగము స్థాయికి దిగజార్చినది. అహాబు నాబోతు యొక్క ద్రాక్షతోటను ఎంతగా కోరుకున్నాడంటే, ఆయనను వినాశకరమైన పనులను చేయులాగున చేసినది. బెత్షెబను గూర్చిన దావీదు కోరికను నిరోధించలేనందున అది వ్యభిచారముగా మరియు హత్యగా పరిణమించింది.

మనము మన చిత్తమును సాధన చేయుట నేర్చుకొని మోసపూరితమైన శోధనకు *"కాదు!"* అని చెప్పాలి.

**మరణము (1:15బి)**

J. B ఫిలిప్స్ 15బి వచనాన్ని యిలా తర్జుమా చేస్తూ, "... దీర్ఘకాలంలో పాపమనగా మరణము అని అర్థము." అదే ఈ క్రింది వచనము యొక్క దృఢమైన అర్థము: "ఒకని యెదుట సరియైనదిగా కనపడు మార్గము కలదు. అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును" (సామెతలు 14:12); "ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము" (రోమీయులకు 6:23). పాపమెప్పుడు మన జీవితాలకు మంచి స్వభావమును చేర్చదు, పాపములో చిక్కుకొనినప్పుడు నిత్యత్వముతో సంబంధాన్ని కోల్పోవుదమే గానీ, ఎప్పుడూ పొందేటివారము కాము.

## ముగింపు

శోధన సమయంలో శోధించబడుట అంటే అవమానము కాదు; శోధనలు క్రైస్తవులుగా మన ఎదుగుదలలోనూ మరియు వృద్ధిలోనూ భాగము. ప్రమాదాలను గూర్చి జాగ్రత్తగా ఉందాము మరియు సహాయము కొరకు దేవునిని అడుగుదాము (1 కొరింథీయులకు 10:13).

---

సూచనలు

[1]William Barclay, *The Letters of James and Peter* (Philadelphia, Pa.: Westminster Press, 1960), 58-61. [2]Warren W. Wiersbe, *Be Mature* (James) (Wheaton, Ill.: Victor Books, 1978), 37-38.